# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : 30.1.2019.

## అవాస్తవాల పుట్ట గవర్నర్ ప్రసంగం

ప్రస్తుత ప్రభుత్వ చివరి అసెంబ్లీ సమావేశాల సందర్భంలో రాష్ట్ర గవర్నరు చేసిన ప్రసంగం ప్రజల వాస్తవ సమస్యలను విస్మరించింది. కేవలం గొప్పలు చాటుకొనేదిగానే ఉన్నది. ఎన్నికల హామీలు గుప్పించి ప్రజల్ని మోసపుచ్చడానికి ప్రయత్నించింది.

వ్యవసాయ సంక్షోభం, రుణమాఫీ, కరువు, కార్మికుల కనీస వేతనాలు, ఉపాధి హామీ, దళితులు, మహిళలపై దాడులు, భూనిర్వాసితుల సమస్యలు, యువతకు ఉపాధి, పెరుగుతున్న విద్య, వైద్యం భారం వగైరా సమస్యలను వదిలేసి ఎన్నికల వాగ్దానాలను గుప్పించడం అసెంబ్లీ వేదికను దుర్వినియోగం చేయడమే. అసలు సమస్యల్ని మరుగు పరచి పెంచిన పెన్షన్లు, పసుపు – కుంకుమ వంటి పథకాల పేర్లతో కేవలం గొప్పలు చెప్పుకోవడానికే పరిమితమైంది. ఇప్పటికీ రాష్ట్రంలో అర్హులైన 6 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం లేదు. 2 లక్షల ఇళ్లు కట్టిస్తామన్న వాగ్దానమూ నెరవేరలేదు. 7.5 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి గుర్తించి కూడా వారికి స్థలాలు ఇవ్వలేదు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందిందని చెప్పడం వాస్తవ విరుద్ధం. గత నాలుగు బడ్జెట్ ప్రసంగాల్లో మాదిరిగానే రాష్ట్ర విభజన గురించి, కేంద్రం హామీల గురించి ఏకరువు పెట్టి తన అసమర్ధతను కప్పి పుచ్చుకునే ప్రయత్నంగానే గవర్నర్ ప్రసంగం ఉంది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి